RNI NO : APTEL/2022/82921. TGTEL/26/A3256

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

బుధవారం 22 జూలై 2026 | ఎడిటర్ : ఈధ సుజాత | సంపుటి : 12 | సంచిక : 321 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం

- యథావిధిగా సింధు జలాల ఒప్పందం పునరుద్ధరణ సాధ్యం కాదు: భారత్
- పాక్ ఉగ్రవాదానికి స్వస్తి పలకాల్సిందే
- అప్పటి వరకు సింధు జలాల ఒప్పందం నిలిపివేస్తాం
- మరోసారి స్పష్టం చేసిన భారత్

# ప్రతి నెలా తనిఖీ చేస్తా

- నెలలో ఒకరోజు సైట్‌లోనే బస చేస్తా
- కొడంగల్ నియోజకవర్గంలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన
- హకీంపేటలో నిర్మిస్తున్న ఎడ్యుకేషన్ హబ్‌ను పరిశీలించిన సీఎం
- పనుల్లో వేగం పెంచాలని అధికారులకు ఆదేశం
- నెలకు ఒకరోజు సైట్‌లోనే బస చేస్తానని స్పష్టీకరణ



హైదరాబాద్

హకీంపేటలోని ఎడ్యుకేషనల్ హబ్ నిర్మాణ పనుల్లో జాప్యాన్ని ఎట్టి పరిస్థితిలో సహించబోనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సొంత నియోజకవర్గం కొడంగల్ చేరుకున్న ముఖ్యమంత్రి, దుద్యాల మండలం హకీంపేటలో అభివృద్ధి పనులను పరిశీలించారు. 248 ఎకరాల్లో చేపడుతున్న మెడికల్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, ఇంజినీరింగ్ కళాశాల, వెటర్నరీ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాల - మిగతా3లో



## రాజకీయ నాటకాలు వద్దు

- కాంగ్రెస్‌పై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ నిరసనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆగ్రహం
- పార్లమెంటులో చర్చించకుండా రాజకీయం చేస్తున్నారని మండిపాటు
- వరుస ఎన్నికల్లో ఓడినా కాంగ్రెస్ తీరు మారడం లేదని వ్యాఖ్య
- బాధ్యతాయుత ప్రతిపక్షం కావాలి కానీ, నిరంతరం ఆందోళన చేసేది కాదంటూ హితవు

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి



- ప్రభుత్వానికి కేంద్రమంత్రి సూచన
- విద్యార్థుల గొంతును అణచివేయడాన్ని సమర్థించను
- శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని వ్యాఖ్య
- సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని హితవు
- ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగా ఉంటుందని వెల్లడి
- నిరసనలు హద్దులు దాటొద్దు


## బ్రిటన్‌లో నూతన శకం

- తొలి ఏఐ మంత్రిగా కనిష్క నారాయణ్
- నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ కేబినెట్లో ఇద్దరు భారత సంతతికి చోటు
- కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీకి మంత్రివర్గంలో చోటు



## ఢిల్లీలో ఉద్రిక్తత

- ప్రధాని మోదీ నివాసం వద్ద హైడ్రామా..
- రాహుల్ గాంధీ, ప్రియాంకలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- నీట్ వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై మోదీ నివాసం వద్ద కాంగ్రెస్ నిరసన
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- విద్యాశాఖ మంత్రి రాజీనామాకు పట్టుబట్టడంతో విఫలమైన చర్చలు
- అమిత్ షా ప్రకటన చేయాలని డిమాండ్ చేసిన కాంగ్రెస్



### మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

- విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి
- ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ ధర్నా
- మోదీ ఇంటి ముందు రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ ధర్నా
- విద్యార్థులపై జరిగిన లాఠీ ఛార్జీకి బాధ్యత వహిస్తూ మోదీ రాజీనామా చేయాలని డిమాండ్

## విద్యార్థుల వెంటే ప్రభుత్వం

- నీట్ పేపర్ లీక్ దోషులపై కఠిన చర్యలు
- ప్రశ్నాపత్రాల లీకేజీ దేశవ్యాప్తంగా ఆందోళన కలిగించే అంశం
- మంగళ్ మిలన్' పేరుతో ఎన్‌డీఏ పార్లమెంటరీ పార్టీ భేటీ
- నీట్ పేపర్ లీక్ అంశాన్ని రాజకీయాలకు అతీతంగా చూడాలని ప్రధాని సూచన






## ఎన్యూమరేషన్ ఫామ్‌ల కోసం ఆధార్ తప్పనిసరి కాదు

- ఓటర్ల జాబితా సవరణ: ఆధార్‌పై తెలంగాణ సీఈవో కీలక ప్రకటన
- ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో పాల్గొనాలని ప్రజలకు విజ్ఞప్తి
- ఇతర గుర్తింపు పత్రాలతో నమోదు చేసుకునేందుకు అవకాశం

# వచ్చే నెల నుంచి మళ్లీ ఉపాధి పనులు

- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రభుత్వ నిర్ణయం!
- ఎల్‌నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు
- రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయం
- ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు జలసిరి కార్యక్రమం ఏర్పాటు



హైదరాబాద్

ఉపాధి హామీ పథకం జీ రాంజీలో భాగంగా వర్షాకాలంలో రెండు నెలలు పాటు పనులకు విరామం ఇచ్చారు. ఎందుకంటే వ్యవసాయ సీజన్‌లో కూలీలు అందుబాటులో ఉండేందుకు దీనిని నిలిపి వేయాల్సి ఉంటుందని కేంద్రం తెలిపింది. అయితే ఈసారి ఎల్?నినో కారణంగా రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఓ నిర్ణయం తీసుకుంది. రెండు నెలల విరామం లేకుండా నిరంతరాయంగా కొనసాగించాలని నిర్ణయించింది. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయనుంది. నిజానికి రాష్ట్రంలో వర్షాకాలం సీజన్ ఎప్పటిలాగే ఉంటే ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో జీరాంజీ పథకాన్ని నిలిపి వేయాల్సి ఉండేది. కానీ ఈసారి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం సాగు విస్తీర్ణంలో 45 శాతమే రైతులు పంటలు వేయగలిగారు. అయితే వచ్చే అక్టోబర్ వరకు ఎల్?నినో పరిస్థితుల వల్ల వర్షాలు తగ్గుముఖం పడతాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వానాకాలంలో వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే ఆ ప్రభావం యాసంగి మీద ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో జీరాంజీకి రెండు నెలల విరామం అమలు చేయటం కష్టమని అధికారులు గుర్తించారు. దీంతో 2026-27 ఆర్థిక సంవత్సరానికి - మిగతా3లో

మహాన్ న్యూస్

# కిర్లంపూడిలో కీ.శే. ముద్రగడ్డ పద్మనాభం గారికి ఘన నివాళులు అర్పించిన ఎన్టీఆర్ జిల్లా వైయస్ ఆర్ సిపి నేతలు నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారు.







కాకినాడ జిల్లా కిర్లంపూడిలో రాష్ట్ర మాజీ మంత్రి, కాపు ఉద్యమ నాయకుడు కీ.శే. ముద్రగడ్డ పద్మనాభం గారి నివాసానికి వెళ్లిన నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు, ఎన్టీఆర్ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ గారు, నందిగామ నియోజకవర్గ పార్టీ నాయకులు, ఇతర పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలతో కలిసి ముద్రగడ్డ పద్మనాభం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి, వారి పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటిస్తూ ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ముద్రగడ్డ పద్మనాభం గారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాయకులు, వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ విషాద సమయంలో ధైర్యంగా ఉండాలని ఓదార్పునిచ్చారు.దఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ముద్రగడ్డ పద్మనాభం గారు ప్రజా సేవకు అంకితభావంతో పనిచేసిన గొప్ప నాయకుడని, కాపు ఉద్యమానికి విశిష్టమైన నాయకత్వాన్ని అందించి సమాజంలో చెరగని ముద్ర వేసిన మహానుభావుడని కొనియాడారు. ఆయన చేసిన సేవలు, ప్రజల పట్ల ఉన్న నిబద్ధత, సామాజిక న్యాయం కోసం సాగించిన పోరాటం ఎప్పటికీ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ముద్రగడ్డ పద్మనాభం గారి ఆశయాలను భావితరాలు స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ, వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని నాయకులు ప్రార్థించారు.

## మహేశ్వరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడిగా వట్టేలా మల్లేష్ యాదవ్



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరమ్ జూలై 21** మహేశ్వరం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మాన్సన్‌పల్లి మాజీ సర్పంచ్ వట్టేలా మల్లేష్ యాదవ్‌ను పార్టీ అధిష్ఠానం నియమించింది. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా చేపట్టిన మండల స్థాయి నియామకాలలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి.నూతన మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న వట్టేలా మల్లేష్ యాదవ్ మండల పరిధిలో పార్టీ సంస్థాగత వ్యవహారాల సమన్వయం, గ్రామ, బూత్ స్థాయి కమిటీల బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల అమలు, కార్యకర్తల సమన్వయం వంటి బాధ్యతలను నిర్వహించనున్నారు. మండల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వట్టేలా మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానన్నారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. బూత్ స్థాయి కమిటీలను చురుకుగా తీర్చిదిద్దడం, పార్టీ నాయకత్వంతో సమన్వయం కొనసాగిస్తూ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు.నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు పి. మహేశ్ కుమార్ గౌడ్, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నూతన అధ్యక్షుడి నియామకాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టేలా మల్లేష్ యాదవ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాజు గొల్లూరి, బీసీ సెల్ కోఆర్డినేటర్ బొల్లు కుమార్, మాజీ ఎంపీపీ అందె నాయక్, వత్తుల రఘుపతి, వర్కల యాదగిరి గౌడ్ రాఘవేందర్ రెడ్డి, సుభాన్‌పూర్ సర్పంచ్ మల్లేష్ ముదిరాజ్, కూన యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ నరసింహ యాదవ్, మంత్రి బాల్‌రాజ్ శ్రీశైలం, గణేష్, ఏర్పుల గణేష్, శీను, చంద్రమోహన్, ప్రభు నాయక్, ఆకాష్, వినేయ్ తదితరులు పాల్గొన్నారు.


## ఘనంగా జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్:

**విజేతలకు బహుమతులు అందజేసిన చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్**




**చేవెళ్ల, జూలై 21: మహాన్ న్యూస్** చేవెళ్ల మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామంలో జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్ గొల్లగూడెం సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు చేవెళ్ల పోలీస్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మొత్తం ఐదు జట్లు హోరాహోరీగా తలపడిన ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన షౌకత్ టీం సభ్యులకు రూ. 15,000 నగదు బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన నరేందర్ టీం సభ్యులకు రూ. 10,000 ద్వితీయ బహుమతిని సీఐ భూపాల్ శ్రీధర్ అందజేసి అభినందించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: ఈ సందర్భంగా సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు, ముఖ్యంగా డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వంటి మహమ్మారికి దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా సేఫ్టీ ప్రికాషన్స్ (రక్షణ చర్యలు) పాటించాలని సీఐ సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం.పరిమిత వేగంతో వాహనాలను నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు గొల్లగూడెం సుధీర్ రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ పామేన రాములు, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు

## న్యాయం కావాలని కోరిన విద్యార్థులపై లాఠీఛార్జ్ చేయడం అమానుషం!



**దుబ్బాక, మహాన్ న్యూస్, జులై 21:** ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జ్ చేయడం అమానుషమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మచ్చా శ్రీనివాస్ తీవ్రంగా ఖండించారు. నీట్ ప్రశ్నపత్రాల లీక్‌కు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణం రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.న్యాయం కోరుతూ విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు,విద్యావేత్తలు రోజుల తరబడి ఆందోళనలు కొనసాగిస్తున్నా కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం దురదృష్టకరమని ఆయన విమర్శించారు. విద్యార్థులపై విచక్షణారహితంగా లాఠీచార్జ్ చేయడం మోదీ ప్రభుత్వ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి, నీట్ లీకేజీపై బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసేలా చర్యలు తీసుకోవాలని మచ్చా శ్రీనివాస్ కోరారు.

## గీత దత్ గారి వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

గీతా దత్



జననం గీతా ఘోష్ రాయ్ చౌదరి

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు గీత దత్ గారి గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం గీత దత్ పుకార్ భారతీయ నేపథ్యగాయని శాస్త్రీయ కళాకారుని జననం గీత గోష్ రాయి చౌదరి 1930 నవంబర్ 23 ఈదిల్పూర్ మాదారి పూర్ సబ్ డివిజన్ బెంగాల్ ప్రెసిడెంట్ బ్రిటిష్ ఇండియా మరణము 20 జూలై 1972 వయస్సు 41 సంవత్సరము మరణ స్థలము బొంబాయి రెసిడెన్సి డే ముంబై మహారాష్ట్ర భారతదేశం జాతీయత బ్రిటిష్ ఇండియన్ 1930 నుండి 1947 ఇండియన్ 1947 నుండి 1972 వృత్తి నేపథ్యగాయని శాస్త్రీయ కళాకారుని క్రియాశీలక సంవత్సరాలు 1946 నుండి 1972 వరకు జీవిత భాగస్వామి గురుదత్ వివాహము 1953 మరణము 1964 నేపథ్యము ఈవిడ అస్సలు పేరు గీత గోష్ రాయి చౌదరి ప్రస్తుత బంగ్లాదేశ్ లోని విడిల్ పూర్ అనే గ్రామంలో ఒక జమీందారీ కుటుంబంలో 10వ సంతానంగా జన్మించింది వ్యక్తిగత జీవితం 1953లో ప్రముఖ భారతీయ నటుడు దర్శకుడు గురుదత్తని ఈవిడ వివాహం చేసుకోండి తర్వాత ఈమె పేరు గీత దత్ గా మారింది సినీ ప్రస్థానం 1959లో ఈవిడ పాడిన భక్తుని కియా తం హం రెనా హం తుం రహేన హం అనే పాట కాగజ్ కే ఫూల్ చిత్రంలో చాలా ప్రజా ఆదరణ పొందింది మంచినీటి వంటి గొంతు కలిగిన ఈ గాయని లతా మంగేష్కర్ కంటే ముందు సూరయ్య శంషాద్ బేగం జమానాలు సూపర్ స్టార్ అప్రమేయంగా పాట పాడటం ఆమెకు వచ్చు గొంతు సవరించుకోవడం ఈ శృతి ఎక్కువ తక్కువ అని నగసడం ఆమె ఎదగదు కలకత్తా నుంచి పాటను తన జడ పువ్వుగా ధరించి ముంబై చేరుకుంది ఎన్నో పాటలను సునాయాసలుగా వెదజల్లింది అయితే ఇంకో నాలుగు నిలిచి ఉండకుండా ఎండి తొందరగా రాలిపోయింది మేరా సుందర్ సప్పున బీట్ గయా అనేది ఆమె 1947లో పాడిన చాలా పెద్ద హిట్ పాట అందమైన కళ గడిచిపోయిందని ఆ పల్లవికి అర్థం అందమైన కలను కనడం అది తొందరలోనే గడిచిపోవడం గీత దత్ జీవితంలో కూడా జరిగింది ఆమె గురుదత్త స్టార్ డైరెక్టర్ కాకమునుపే చిన్న స్థాయి నటుడిగా ఉండగానే అతన్ని ఇష్టపడి వివాహం చేసుకుంది ఆ సమయానికి ఇండస్ట్రీలో ఆమె అది కురాలు గురుదత్ ఆమెను నిజంగానే ప్రేమించాడు వారిని ప్రేమ పూర్వక జంటగా ఉంది అతడు నటన దర్శకుడిగా ఆమె గాయనిగా ఇండస్ట్రీలో పెద్ద ప్రభావం చూపారు గీత దత్ గోపి నెయ్యర్ ఎస్ డిమాండ్లతో గొప్ప పాటలు ఇచ్చింది మేయర్ సంగీతంలో గీత పాడిన బాబూజీ దీరే చల్నా ఆర్ పార్ రండి హవా కాలి గత మిస్టర్ అండ్ మిసెస్ 55 మేరా నామ్ చిన్ చించు హౌరా బ్రిడ్జి ప్రేక్షకులను అత్యంత ప్రీతిపాత్రమయ్యాయి గీత పాడిన చించి తో గీతా ది తిరుగులేని జోడి ఆయన కోసం ఆమె పాడిన తద్బీర్ సే బిగిడి హువా బాజీ చాణక్య తుని ప్యాసా 50 ఏళ్లు గడిచిపోయిన నేటికీ శ్రోతల ఆదరణను హరిప్రియ ఆర్ పార్ జానే కః మేరా జిగర్ గయా జి మిస్టర్ అండ్ మిసెస్ 55 పియా ఐసోజియా మే సమా గయా రే సాహిబ్ బి వి ఆర్ గులాం లాంటి ఎన్నో సుప్రసిద్ధులు పాటలని అలపించింది ఇన్ని పాటలు పాడిన ఈ మధుర గాయని తన జీవిత చర్మంకంలో ఆర్థిక బాధల నుండి గట్టెక్కడానికి స్టేజ్ షోలు చేయవలసి వచ్చింది ఆమె స్నేహితురాలు గాయని మీనా కపూర్ ఇద్దరు ఒకే విధమైన స్వర శైలిని కలిగి ప్రసిద్ధి చెందారు మరణం భర్త గురుదత్ 1964లో మరణించాడు అతడిది ఆత్మహత్య అని అంటారు ఆ తరువాత గీత దత్ 1972 వరకు జీవించి మరణించింది మరణించినాటికి ఆమె వయసు కేవలం 41 సంవత్సరములు మాత్రమే ఈరోజు వీరి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బిసి ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు గౌరవతంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## ఘనంగా జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్:

**విజేతలకు బహుమతులు అందజేసిన చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్**






**చేవెళ్ల, జూలై 20: మహాన్ న్యూస్** చేవెళ్ల మండల కేంద్రంలోని తంగడపల్లి గ్రామంలో జిబిఆర్ క్రికెట్ టోర్నమెంట్ గొల్లగూడెం సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు వేడుకలకు చేవెళ్ల పోలీస్ ఇన్స్పెక్టర్ భూపాల్ శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం విజేతలకు ఆయన చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. మొత్తం ఐదు జట్లు హోరాహోరీగా తలపడిన ఈ టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచిన షౌకత్ టీం సభ్యులకు రూ. 15,000 నగదు బహుమతిని, రన్నరప్‌గా నిలిచిన నరేందర్ టీం సభ్యులకు రూ. 10,000 ద్వితీయ బహుమతిని సీఐ భూపాల్ శ్రీధర్ అందజేసి అభినందించారు. క్రీడలతో మానసిక ఉల్లాసం.. డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి: ఈ సందర్భంగా సీఐ భూపాల్ శ్రీధర్ మాట్లాడుతూ.. యువత క్రీడల్లో రాణించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుందని పేర్కొన్నారు. నేటి యువత చెడు వ్యసనాలకు, ముఖ్యంగా డ్రగ్స్ (మత్తు పదార్థాలు) వంటి మహమ్మారికి దూరంగా ఉంటూ ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. వాహనదారులు జాగ్రత్తలు పాటించాలి..రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా సేఫ్టీ ప్రికాషన్స్ (రక్షణ చర్యలు) పాటించాలని సీఐ సూచించారు. హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం.పరిమిత వేగంతో వాహనాలను నడపడం ద్వారా ప్రాణాలను కాపాడుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను బాధ్యతగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు గొల్లగూడెం సుధీర్ రెడ్డి, స్థానిక గ్రామ సర్పంచ్ పామేన రాములు, ఉపసర్పంచ్ గోవర్ధన్, వార్డు సభ్యులు, నాయకులు, క్రీడాకారులు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నంది హిల్స్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా సురేందర్ రెడ్డి నియామకం



**మహాన్ న్యూస్ జూలై 21** నందిహిల్స్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా సురేందర్ రెడ్డి ని కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం నియమించింది. పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా చేపట్టిన మండల స్థాయి నియామకాలలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కాంగ్రెస్ పార్టీ వర్గాలు తెలిపాయి. మహేశ్వరం మండలంలోని నంది హిల్స్ టౌన్ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న సురేందర్ రెడ్డి టౌన్ పరిధిలో పార్టీ బలోపేతం, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, పార్టీ కార్యక్రమాల అమలు, కార్యకర్తల సమన్వయం వంటి బాధ్యతలను నిర్వహించనున్నారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్ఠం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకం చేపట్టినట్లు పార్టీ నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పనిచేస్తానన్నారు. పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీ నాయకత్వంతో సమన్వయం కొనసాగిస్తూ కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు చేసేందుకు ప్రయత్నిస్తానన్నారు. నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షుడు పి. మహేశ్ కుమార్ గౌడ్, టీయూఎఫ్ఐడీసీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.నూతన అధ్యక్షుడి నియామకాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి ని అభినందించారు.

## యూనిఫాం 50 శాతంపై సౌత్ స్టేట్స్ హ్యాపీ

**హైదరాబాద్ :** దేశంలో నియోజకవర్గాల పునర్విభజ అంశం సరికొత్త మలుపు తిరిగింది. జనాభా ప్రాతిపదికన మాత్రమే సీట్ల విభజన జరిగితే ఉత్తరాది రాష్ట్రాల సీట్లు విపరీతంగా పెరిగి, జనాభా నియంత్రణను పక్కాగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పార్లమెంట్‌లో దారుణంగా పడిపోతుందనే భయాలు ఇన్నాళ్లూ ఉండేవి. అయితే, కేంద్ర ప్రభుత్వం తెరపైకి తెచ్చిన యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా ఈ సమీకరణాలను పూర్తిగా మార్చేసింది. ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను యాభై శాతం పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాదిలోని ప్రధాన ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో బలమైన చర్చ నడుస్తోంది.నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) పై కేంద్రం ప్రతిపాదించినట్లుగా ప్రచారం జరుగుతున్న "యూనిఫాం 50 శాతం సీట్ల పెంపు ఫార్ములా" పట్ల దక్షిణాది పార్టీలు సానుకూలంగానే ఉన్నట్లు తెలుస్తోంది.

**దక్షిణాది పార్టీల వైఖరి సానుకూలత:**

జనాభా ప్రాతిపదికన మాత్రమే డీలిమిటేషన్ జరిగితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం పడిపోతుందనే భయాలు ఉండేవి. అయితే, ఏ రాష్ట్రానికీ ఉన్న సీట్లు తగ్గకుండా, ఉన్న స్థానాలను 50% పెంచే ఈ మధ్యేమార్గ ఫార్ములాకు దక్షిణాది ప్రాంతీయ పార్టీలు లోపాయకారీగా గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.

డీఎంకే (తమిళనాడు): జనాభా ప్రాతిపదికన వెళ్తే తీవ్రంగా నష్టపోయే తమిళనాడు, ఈ ఫార్ములా వల్ల తమ సొంత రాష్ట్రంలో పొలిటికల్ స్పేస్ పెరగడమే కాకుండా పార్లమెంట్‌లో గొంతుక మరింత బలపడుతుందని భావిస్తోంది. ప్రాంతీయ ప్రయోజనాల దృష్ట్యా దీనిని తిరస్కరించాల్సిన అవసరం లేదని స్టాలిన్ ఒక అవగాహనకు వచ్చినట్లు సమాచారం.

బీఆర్ఎస్ (తెలంగాణ): పార్లమెంట్‌లో దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి నిష్పత్తి దారుణంగా పడిపోనంత కాలం, ఈ 50% పెంపుదల మోడల్ వల్ల తమకు వచ్చే నష్టమేమీ లేదని భావిస్తూ సానుకూల ధోరణిలోనే ఉంది.

**తమిళనాడు, తెలుగు రాష్ట్రాల సీట్ల సమీకరణాలు**

ఈ ఫార్ములా ప్రకారం మూడు రాష్ట్రాలలో సీట్ల సంఖ్య గణనీయంగా పెరగనుంది. దీనివల్ల

# సమష్టిగా నిలబడి ఎల్-నినోను ఎదుర్కొందాం















రైతులు, ప్రజల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం -- అన్ని శాఖలు మిషన్ మోడ్‌లో పనిచేయాలి - అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఎల్-నినో ప్రభావంతో రాష్ట్రంలో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, రైతులు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో మిషన్ మోడ్‌లో పని చేయాలని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అధికారులను ఆదేశించారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధ్యక్షతన ఎల్-నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై నిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా సమీక్షా సమావేశంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ, సంభావ్య వర్షాభావ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ప్రతి శాఖ ముందస్తు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి, కంటింజెన్సీ ప్లాన్‌లను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడం, అవసరమైన విత్తనాల సరఫరా, తాగునీటి ఏర్పాట్లు, పశువులకు మేత, ఉపాధి హామీ పనులు, నిరంతర విద్యుత్ సరఫరా, వైద్య సేవలు వంటి అంశాల్లో ఎలాంటి లోటు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు.వరికి బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పెసర, కంది, జొన్న, రాగులు వంటి పంటలను ప్రోత్సహించాలని, రైతులకు అవసరమైన ప్రత్యామ్నాయ పంటల విత్తనాలను వెంటనే అందుబాటులో ఉంచాలని సూచించారు. పశువులకు పశుగ్రాసం కొరత తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని, జిల్లాలో తాగునీటి సరఫరాలో అంతరాయం లేకుండా జల వనరులను ప్రణాళికాబద్ధంగా వినియోగించాలని తెలిపారు. అవసరమైన చోట కొత్త బోర్లు తవ్వించడం, తాగునీటి బోర్లకు నిరంతర విద్యుత్ సరఫరా కల్పించడం, స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలను నివారించడం సాధ్యం కాకపోయినా, ముందస్తు ప్రణాళికలు మరియు సమన్వయంతో వాటి ప్రభావాన్ని గణనీయంగా తగ్గించవచ్చని స్పీకర్ పేర్కొన్నారు. ఎల్-నినో ప్రభావంతో ఏర్పడే అనావృష్టి పరిస్థితుల నుంచి ప్రజలను రక్షించడం జిల్లా యంత్రాంగం బాధ్యత అని, అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, తక్కువ వర్షపాతం పరిస్థితుల్లో రైతులు వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సాగయ్యే పంటలు, ఉద్యాన పంటలు, పండ్ల తోటలు, పూల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. మండల స్థాయిలో వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యేక సమావేశాలు నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. ముఖ్యంగా ఇబ్రహీంపట్నం, మహేశ్వరం ప్రాంతాల్లో వరి సాగు అధికంగా ఉండటంతో, నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులకు తగిన సూచనలు అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ, అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ ప్రణాళికలను అమలు చేయాలని సూచించారు. తాగునీటి కొరత తలెత్తకుండా ప్రత్యామ్నాయ నీటి వనరులను సిద్ధం చేయాలని, గ్రామాలు, పట్టణాల్లో నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. వ్యవసాయ శాఖ రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించడంతో పాటు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలని, ఉద్యానవన, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, వైద్య ఆరోగ్య శాఖలు తమ తమ కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేసి వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖలు అప్రమత్తంగా పనిచేయాలని స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు తమ శాఖల యాక్షన్ ప్లాన్‌లు, కంటింజెన్సీ ప్రణాళికలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అనంతరం తెలంగాణ జలసిరి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్లు సవ్యసాచి గోష్, వికాస్ రాజ్, శాసన సభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి, కాలే యాదయ్య, వీర్లపల్లి శంకర్, మనోహర్ రెడ్డి, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి, శాసన మండలి సభ్యులు దయానంద్, జిల్లా అదనపు కలెక్టర్లు కె. కిరణ్మయి, చంద్రారెడ్డి, డీఆర్ఓ శారద, మున్సిపల్ చైర్మన్లు, ఆర్డీఓలు, వ్యవసాయం, ఉద్యానవనం, పశుసంవర్ధక, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, మున్సిపల్, రెవెన్యూ, వైద్య ఆరోగ్య, భూగర్భ జలాలు, నీటిపారుదల తదితర శాఖల తదితరులు పాల్గొన్నారు జిల్లా పౌర సంబంధాల అధికారి, రంగారెడ్డి జిల్లా వారిచే జారీ చేయనైనది.

## లాల్ జి టాన్ డన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్




ఈరోజు లాల్జీ టాన్ డన్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి జననము 12 ఏప్రిల్ 1935 రోజున జన్మించినాడు మరణము 21 జులై 20 20 ఒక భారతీయ రాజకీయ నాయకుడు ఈయన మధ్యప్రదేశ్ 18వ గవర్నర్గా మరియు బీహార్ 28వ గవర్నర్గా పనిచేశాడు ఈయన 1996 నుండి 2014 వరకు పార్లమెంట్ సభ్యుడిగా మరియు 2003 నుండి 2007 వరకు ఉత్తరప్రదేశ్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడిగా కూడా పనిచేశాడు ఆయన భారతీయ జనతా పార్టీ బిజెపి సభ్యుడు మరియు అటల్ బిహారి వాజ్పేయి గారికి శిష్యుడు మధ్యప్రదేశ్ గవర్నర్గా పదవీకాలం 29 జూలై 2019 నుంచి ఒకటి జులై 20 20 వరకు బీహార్ గవర్నర్ పదవీకాలం 23 ఆగస్టు 2018 నుండి 28 జూలై 2019 వరకు లోక్సభ పార్లమెంటు సభ్యులు పదవీకాలం 16 మే 2009 నుండి, 16 మే 2014 వరకు ఉత్తర ప్రదేశ్ శాసనసభ ప్రతిపక్ష నాయకుడు పదవీకాలం, 7 సెప్టెంబర్ 2003 నుండి 13 మే 2007 వరకు ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ పట్టణ అభివృద్ధి శాఖ మరియు గృహ నిర్మాణ మంత్రి శాఖ పదవీకాలం 3 మే 2002 నుండి 29 ఆగస్టు 2003 వరకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ విద్యుత్ శాఖ మంత్రి పదవి కాలం 24 జూన్ 1991 నుండి 6 డిసెంబర్ 1992 వరకు ఉత్తరప్రదేశ్ శాసనమండలి సభ నాయకుడు పదవీకాలం 18 జనవరి 1998 నుండి 6 జనవరి 2002 వరకు ఉత్తరప్రదేశ్ శాసనసభ సభ్యుడు పదవీకాలం 1996 నుండి 2009 వరకు ఉత్తరప్రదేశ్ శాసనమండలి సభ్యులు 1990 నుండి 1996 పదవీకాలం వ్యక్తిగత వివరాలు పుట్టింది 12 ఏప్రిల్ 1935 లక్నో యునైటెడ్ ప్రొవెన్సెస్ బ్రిటిష్ ఇండియా మరణము 21 జులై 20 20 వయస్సు 85 సంవత్సరంలో మరణ స్థలం లక్నో ఉత్తర్ ప్రదేశ్ భారతదేశం పార్టీ భారతీయ జనతా పార్టీ జీవిత భాగస్వామి కృష్ణ టాండం వివాహము 1958 సంతానం ముగ్గురు అశుతోష్ తో సహా ఆల్మామీటర్ ఖాళీ చరణ్ డిగ్రీ కళాశాల లక్నో విశ్వవిద్యాలయం బాల్యం టాండన్ బ్రిటిష్ ఇండియాలోని యునైటెడ్ ప్రైవేట్ లోని లక్నోలోని చౌక్ గ్రామంలో శివ నారాయణ టాండం మరియు అన్నపూర్ణ దేవి దంపతులకు జన్మించినాడు అతను ఖాళీ చరణ్ డిగ్రీ కళాశాల నుండి పట్టభద్రుడు అయ్యాడు టాండం 26 ఫిబ్రవరి 1958 రోజున కృష్ణ తండాను వివాహం చేసుకున్నాడు ఆమెతో అతనికి ముగ్గురు కుమారులు ఉన్నారు మరణం టాండం 21 జులై 20 20 రోజున లక్నోలోని మేదాంత ఆసుపత్రిలో కోవిడ్ 19 కారణంగా 85 సంవత్సరాల వయసులో మరణించాడు అతని కుమారుడు అశుతో స్టాండన్ అతని మరణాన్ని ప్రకటించాడు ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

## గంగుబాయి హానగల్ గారి వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం




ఈరోజు స్వర్గీయ గంగుబాయిహనగల్ భారతీయ గాయని గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం గంగుబాయి హానగల్, 5 మార్చ్ 1913 రోజున జన్మించినారు వీరి మరణము 21 జులై 2009 రోజున మరణం కిరాణా ఘరానా కు చెందిన హిందుస్తానీ సంగీత విద్వాన్సురాలు ఈమెను అందరూ లేడీ ఆఫ్ ఖయాల్ అని పిలుస్తారు ఖయాల్ సంగీతం చాలా వరకు పురుషులకే పరిమితమైనది అని భావిస్తారు అలాంటి పురుషాదిత్య ప్రపంచంలోకి అడుగుపెట్టిన గంగుబాయి తన కంటూ ఒక స్థానాన్ని సంపాదించుకోవడం లేడీ ఆఫ్ ఖయాల్ అని పెంచుకోవడం అంటే చాలా గొప్ప విషయమే పడవ నడిపే వారి కులములో జన్మించిన గంగుబాయి కుల వివక్షను లింగ వివక్షను సమర్థంగా ఎదుర్కొని సంగీత ప్రపంచంలో ఏ నలేని పేరు సంపాదించి మగవారికి దీటుగా ఉన్న గాత్రం ఈవిడ కర్ణాటకలోని ధార్వాడలో జన్మించింది ఈమె తల్లి కూడా గాయకురాలే వీరి జన్మస్థలము, 5 మార్చ్ 1913 హంగల్ కర్ణాటక రాష్ట్రం భారతదేశంలో పుట్టినారు ధార్వాడ్ కర్ణాటక భారత దేశము మరణము 21 జులై 2009 వయసు 96 సంవత్సరములు మరణ స్థలం హుబ్లీ కర్ణాటక భారతదేశం హిందుస్తానీ శాస్త్రీయ సంగీతం గాయని 1931 నుండి 2006 వరకు ఈమె చిన్ననాటినే తల్లి దగ్గర కర్ణాటక సంగీతం నేర్చుకోవడం మొదలుపెట్టింది గంగుబాయికి కర్ణాటక సంగీతం మీద కన్నా హిందుస్తానీ సంగీతం మీద ఆసక్తి ఎక్కువగా ఉండేది అందువలన గ్రామ ఫోన్లు అమ్మే దుకాణాల నుండి వినిపించే మరాఠీ పాటలు హిందుస్థాని సంగీతం వింటుండేది కూతురు ఆసక్తిని అభిరుచిని అర్థం చేసుకున్న తల్లి అంబా బాయ్ ఆమెను కృష్ణ చార్య హల్లూర్ దగ్గర హిందుస్తానీ సంగీతం నేర్చుకోవడానికి పంపింది ఆ సమయంలోనే రెండేళ్లు కథక్ నృత్యం కూడా అభ్యసించింది అయితే నృత్యము అభ్యాసము తో సంగీత సాధన కొట్టు పడుతుందని భయంతో నాట్యాన్ని వదులుకుంది తన 16 సవాయి గంధర్వ వద్ద సంగీత అభ్యాసం మొదలుపెట్టింది మూడేళ్లపాటు కొనసాగిన ఈ శిక్షణకు గాను ఆమె గురుదక్షిణగా 20 తులాల బంగారము సమర్పించింది ఆమె తొలి ప్రదర్శన బెల్గాంలో జరిగింది కాంగ్రెస్ సభలలో ఆమె పాడినప్పుడు ఆ సభకు మహాత్మా గాంధీ కూడా హాజరయ్యాడు ఆమె స్వరంతో స్త్రీత్వం కన్నా పురుషత్వమే ఎక్కువ కనిపిస్తుంది భారత ప్రభుత్వం ఈమెను పద్మభూషణం పద్మ విభూషణ్ అవార్డుతో సత్కరించింది ఈవిడ మరణ అనంతరం తన నేత్రదానానికై ఆదేశించింది అవార్డులు, కర్ణాటక నృత్య అకాడమీ అవార్డు 1962, పద్మ భూషణ్ 1971, పద్మ విభూషణ్ 2002, సంగీత నాటక అకాడమీ అవార్డ్ 1973, సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ 1996, తాన్సేన్ అవార్డు తదితర అవార్డులు పొందిన గంగుబాయి గారి వర్ధంతి సందర్భంగా వారికి మరొకసారి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు బీసీఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమ శక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# గిడుగు రాజేశ్వరరావు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్

ఈరోజు గిడుగు రాజేశ్వరరావు గారి వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం వీరి యొక్క జననము 7 నవంబర్ 1932 మరణము 21 జులై 2013 తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగు రామ్మూర్తి మనవడు ఈయన తెలుగు భాష పై పట్టణ రచయిత కళాకారుడు తెలుగు భాషను మాట్లాడండి పిల్లలకు నేర్పించండి అంటూ నిరంతరం సాగించిన ప్రచారం ఆయన భాషా సేవకు నిర్దర్శనం గిడుగు రాజేశ్వరరావు గారి జననము 7 నవంబర్ 1932 పర్లాకిమిడి గ్రామం మరణం 21 జులై 2013 మరణస్థలం న్యూఢిల్లీ మరణ కారణం గుండెపోటు నివాస ప్రాంతం న్యూఢిల్లీ ఇతర పేర్లు గెలుపు రాజేశ్వరరావు ప్రసిద్ధి రచయిత కళాకారుడు సంతానం ఒక కుమార్తె స్నేహలత కుమారుడు రామదాసు బంధువులు గెలుపు వెంకట రామమూర్తి తాతయ్య జీవిత విశేషాలు, 7 నవంబర్ 1932 పర్లాకిమిడిలో జన్మించిన రాజేశ్వరరావు విజయనగరంలో ఎఫ్ఏ ఫెలో ఆఫ్ ఆర్ట్స్ ఇంటర్మీడియట్ సమాన అర్హత పర్లాకిమిడిలో బిఎ చదివాడు భువనేశ్వర్ లోని ఉత్కళ విశ్వవిద్యాలయం నుంచి బంగారు పతకం పొందాడు చిన్న వయసులోనే రాజేశ్వరరావు రాసిన టార్చ్ లైట్ అనే కార్డు కథ 1947 ఆగస్టు 15 నాటి చిత్రగుప్త సంచికలో ప్రచురించమైనది దాదాపు 30 కథలు వివిధ పత్రికల్లో ప్రచురితమయ్యాయి రాగి రేపు విషవలయాలు కర్మయోగులు కథలకు వివిధ పత్రికల్లో బహుమతులు వచ్చాయి పలు నవలలు కథలు శతకాలు పద్యాలు రచించారు తాత గిడుగు రామ్మూర్తి గారి జీవిత విశేషాలు ఉదాత్త చరితుడు అన్న పుస్తకంలో పేర్కొన్నారు ఆ పుస్తకాన్ని ప్రముఖ రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డి 2012లో ఆవిష్కరించాడు ఎంతో కష్టపడి సేకరించిన సమాచారంతో తాత జీవిత చరిత్రను తీసుకొచ్చాడు భావచి కలు పిల్లలకు పెట్టకథలు పూల తీరు అమూల్య క్షణాలతో పాటు వివిధ లలిత గీతాలు మరెన్నో కథలు రచించాడు హైదరాబాదులో ఏజీ కార్యాలయ సిబ్బంది స్థాపించిన రంజని సమస్త అధ్యక్షుడిగా కొంతకాలం వ్యవహరించాడు ఆయన రచించిన చిన్నపిల్లల పాటలు కథలు ఆకాశవాణిలో ప్రత్యేకంగా ప్రచారం అయ్యేవి సరళ హృదయం సాధు స్వభావం సౌజన్య శీలం మితభాషిత్వం ఆయన ఉదాత్త వ్యక్తిత్వ లక్షణాలు జీవితాన్ని ఉన్నది ఉన్నట్లుగా దర్శించి దర్శించిన దాన్ని అక్షర బంధం చేసి పాఠకుల కళ్ళ ముందు ఉంచేందుకు రాజేశ్వరరావు తన కథల ద్వారా విశేష కృషి చేశాడు అనుభవాల్లోంచి అక్షరాల ద్వారా మాట్లాడటానికి ప్రయత్నం చేశాడు సమకాలిక జీవితాన్ని సమస్యల్ని అనేక కోణాల నుంచి విశ్లేషించి కనీసం అటు దృష్టి నిలిపి ఆలోచింపజేసే కథలు రాయాలని ఆ లక్ష్యం వైపు నడవాలని రాజేశ్వరరావు కోరిక స్పష్టంగా తేలికగా సూటిగా చెప్పడంలోనే వాటకుల హృదయానికి సంహితంగా వెళ్లవచ్చని తన కథలలో నిరూపించాడు బాల్యం నుంచి ఆయనపై ప్రభావితం చేసిన మహానుభావులు ఎంతో మంది ఉన్న మొట్టమొదటగా ఆయన ఆకట్టుకున్న కథలు టాల్ శ్యాయివే స్నేహశీలి అయిన గెలుపు రాజేశ్వరరావు ప్రపంచంలో ఏ మార్పైనా మానవ అభ్యుదయానికి దోహదపడాలని మనసారా ఆకాంక్షించిన అభ్యుదయ వాదిగా గుర్తింపు పొందారు వీరు రాసిన 80 కథానికల్లో బ్రతుకు భయం రాగి రేకు కర్మయోగులు వంటి 18 కథానికలు బహుమతు లు అందుకున్నాయి 7 నవంబర్ 1932లో జన్మించిన రాజేశ్వరరావు రంజని ఏజీ ఆఫీస్ తెలుగు సాహితీ సమితికి అధ్యక్షులుగా పనిచేశాడు 1993లో రాగి వీచికలు కావ్యానికి గరికపాటి సాహిత్య పురస్కారం మల్లె పందిరికి ఆంధ్ర పౌరసత్వ సమితి సాహిత్య పురస్కారం లభించింది ఎస్పీ బాలసుబ్రమణ్యం శైలజ జానకి మోహన రాజు తదితరులు ఆయన రచించిన పాటలను పాడారు కందపద్యాలు రాయడంలో రాజేశ్వరరావు దిట్ట పిల్లల కోసం గేయాలు కథలు సైతం రచించాలని గిడుగు రామ్మూర్తి జీవిత చరిత్రను కూడా రాశాడు రాజేశ్వరరావుకు కుమార్తె స్నేహలత కుమారుడు రామదాసు ఉన్నాడు రామదాసు ఢిల్లీలోనే రక్షణ శాఖలో న్యూరో సర్జన్ గా పనిచేస్తుండగా కూతురు

గిడుగు రాజేశ్వరరావు




గిడుగు రాజేశ్వరరావు

స్నేహలత గాయనిగా వైనికురాలిగా పేరుపొందింది పిలిస్తే పలక్కుండా పోయే ఎంతటి పెంకి పిల్లాడైన కథ చెప్తానంటే చాలు ఆగి వెనక్కి వచ్చేస్తాడు సాహిత్య ప్రక్రియలో కతకుండే ప్రత్యేకత ఇది అందుకే పంచతంత్ర కర్త విష్ణు శర్మ కథను ప్రయోజనకంగా మలుచుకున్నాడు చిన్నపిల్లల కోసం వచ్చే కొద్ది మంచి పత్రికలు కథల పుస్తకాలు పెద్ద వాళ్ళ చేతుల్లో తరచూ కనిపిస్తుంటాయి యాంత్రికంగా పరుగులు పందెంల తయారైన ఈ ఈవిత గమనంలో కథకు ఉన్న ఆకర్షణ ఆదరణ ముందు ముందు పెరుగుతుందే కానీ తరగదు అందుకని నా ఆనందాన్ని ఆశ్చర్యాన్ని ఆవేదనతో కథారూపంలో అందరితో పంచుకోవాలని కోరుకుంటానని అదో తృప్తి అని గెలుపు రాజేశ్వరరావు ఓ పుస్తకంలో స్వయంగా స్వతహాగా రాసుకున్న పలుకులివి ఆయన తన కుమారుని ఇంట్లో ఢిల్లీలో 21 జూలై 2013 రోజున గుండెపోటుతో మరణించాడు ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గ భవిష్య నగరి జేఏసీ గౌరవ అధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో గౌరవ మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# మల్లికార్జున్ కార్గే కి జన్మదిన శుభాకాంక్షలు అభినందనలు తెలుపుతూ కర్నాటి మనోహర్

**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** ఈరోజు జన్మదిన జరుపుకుంటున్న మల్లికార్జున కార్య గారికి అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ కర్నాటి మనోహర్ మహేశ్వరం మల్లికార్జున గారికి భారతదేశానికి చెందిన రాజకీయ నాయకుడు మల్లికార్జున కార్గే భారతదేశానికి చెందిన రాజకీయ నాయకుడు మాజీ కేంద్రమంత్రి అతను ప్రస్తుతం అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్నాడు అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అధికారంలో ఉన్న వ్యక్తి అధికార ప్రారంభం 19 అక్టోబర్ 2022 ప్రస్తుతం రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడు పదవీకాలం 16 ఫిబ్రవరి 2021 నుండి 17 డిసెంబర్ 2022 వరకు లోక్ సభలో కాంగ్రెస్ పక్ష నేత పదవీకాలం , 4 జూన్ 2014 నుండి 16 జూన్ 2019 వరకు పార్లమెంట్ ప్రజాపద్దుల కమిటీ పిఎసి చైర్మన్ పదవీకాలం 2016 నుంచి 2019 వరకు రైల్వే శాఖ మంత్రి పదవీకాలం 17 జూన్ 2013 నుండి 26 మే 2014 వరకు కార్మిక శాఖ పదవీకాలం 29 మే 2009 నుండి 16 జూన్ 2013 వరకు కర్ణాటక అసెంబ్లీ విపక్ష నేత పదవీకాలం 19 డిసెంబర్ 1996 నుండి 7 జులై 1999 వరకు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి మరియు ఇన్చార్జ్ మహారాష్ట్ర పదవీకాలం 22 జూన్ 2018 నుండి 11 సెప్టెంబర్ 20 20 వరకు వ్యక్తిగత వివరాలు 21 జూలై 1942 రోజున జననము వయసు 84 సంవత్సరములు వారు వట్టి గ్రామం బీదర్ జిల్లా పూర్వపు హైదరాబాద్ జిల్లా బ్రిటిష్ ఇండియా ప్రస్తుతం కర్ణాటక భారతదేశం రాజకీయ పార్టీ కాంగ్రెస్ పార్టీ జీవిత భాగస్వామి రాధాబాయి కార్గే వివాహము 1968 సంతానం ఐదుగురు పూర్వ విద్యార్థి ప్రభుత్వ కాలేజ్ గుల్బర్గా గుల్బర్గా యూనివర్సిటీ రాజకీయ జీవితం మల్లికార్జున కరిగే భారతదేశానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు 19 10 2022న జరిగిన అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఎన్నికల్లో 24 సంవత్సరాల తరువాత గాంధీయేతర వ్యక్తి జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు కావడం గమనార్హం అతను కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి గుల్బర్గా నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా కర్ణాటక రాష్ట్ర అసెంబ్లీకి పది సార్లు పోటీ చేయగా వరుసగా తొమ్మిది సార్లు గెలిచి కరిగే రికార్డు సృష్టించాడు అతను కర్ణాటక రాష్ట్ర మంత్రిగా శాసనసభ నేతగా విపక్షనేతగా వివిధ హోదాల్లో పనిచేశారు అతను 2009లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గుల్బర్గా నుండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీకి చేసి ప్రధాని మన్మోహన్ సింగ్ మంత్రివర్గంలో కార్మిక శాఖ రైల్వే మంత్రిగా పనిచేశారు అతను 2014లో తిరిగి ఎంపీగా ఎన్నికై లోక్సభలో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా రెండుసార్లు పార్లమెంట్ ప్రజాపద్దుల కమిటీ పిఎసి చైర్మన్గా వివిధ హోదాలో పనిచేశాడు మల్లికార్జున్ కరిగే 2019లో పార్లమెంట్ ఎన్నికల్లో ఓడిపోయాడు అతను 2020 జూన్ 12న కర్ణాటక నుంచి రాజ్యసభకు ఎన్నికై 2021 ఫిబ్రవరి 16న రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడిగా నియమితుడై కాంగ్రెస్ అధ్యక్ష పదవికి పోటీ చేస్తుండటంతో రాజ్యసభలో ప్రతిపక్ష నాయకుడి పదవికి 2022 అక్టోబర్ ఒకటవ తేదీన రాజీనామా చేశాడు కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అక్టోబర్ 17న ఎన్నిక జరగగా అక్టోబర్ 19వ తేదీన కౌంటింగ్ లో 9384 మంది ప్రతినిధులు ఎలక్ట్రోలర్ కాలేజీ సభ్యులు ఓటు హక్కును వినియోగించుకోగా కరిగేకు 7897 ఓట్లు రాగా శశిధరూర్ 1072 ఓట్లు రాగా 416 ఓట్లు గురయ్యాయి దీనితో మల్లికార్జున్ కార్గే 6825 పై ఓట్ల మెజార్టీతో అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు ఈరోజు వీరి




యొక్క జన్మదినం సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు శుభాభివందనాలు తెలుపుతూ మీరు మరిన్ని పుట్టినరోజులు జరుపుకొని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసి ఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరం

# అమర్ సింగ్ చంకీల జయంతి సందర్భంగా అభినందనలు శుభాకాంక్షలు కర్నాటి మనోహర్

ఈరోజు దివంగత అమర్ సింగ్ చమకీల గారి జయంతి సందర్భంగా వీరికి అభినందనలు శుభాకాంక్షలు ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కారునాటి మనోహర్ మహేశ్వరం వీరి జన్మము 21 జులై 196 రోజున జన్మించినారు మరణము , 8 మార్చ్ 1988 పంజాబీ సంగీతానికి చెందిన ఒక భారతీయ గాయకుడు మరియు సంగీత కారుడు చంకీల యొక్క స్పష్టమైన భాష గంభీరమైన గాత్రం మరియు తుంబి తో కూడిన వినూత్న స్వరకల్పనలు అతని ప్రజాధరణకు తెచ్చి పెట్టాయి అతను పెరిగిన పంజాబీ గ్రామ జీవితం అతని సంగీతాన్ని ప్రభావితం చేసింది పుట్టింది ధని రామ్ 21 జులై 1960 డిగ్రీ లుధియానా పంజాబ్ రాష్ట్రం భారతదేశం మరణము, 8 మార్చ్ 1988 వయస్సు 27 సంవత్సరంలో మోహ సంపూర్ గ్రామం పంజాబ్ రాష్ట్రం భారతదేశం శైలులు పంజాబీ జువ్వల గీతాలు సోలోలు జానపద మతపరమైన మృతులు గాయకుడు సంగీత కారుడు స్వరకర్త పరికరాలు గాత్రం తుంబి హార్మోనియం డోలక్ క్రియాశీల సంవత్సరములు 1979 నుండి 1988 వరకు అతని యజమాని స్వరం జీవిత భాగస్వామి గురుమేల్ కౌ అమర్ జ్యోతి చంకీల ఒక ప్రభావంతమైన పంజాబీ కళాకారుని మరియు లైవ్ స్టేట్స్ పర్ఫార్మెన్స్ దీనిని తరచుగా ఎల్విస్ ఆఫ్ పంజాబ్ అని పిలుస్తారు అతని మొదటి రికార్డు చేసిన పాట తక్కుతే ట క్కువ మరియు అతని నాల్ మరియు బాబా తీరా నంకన తార్గయి రవిదాస్ ది పత్రి మరియు తల్వార్ మైన్ కల్గీధర్ డి అనే భక్తి పాటలు ఉన్నాయి అతను దానిని స్వయంగా రికార్డు చేయనప్పటికీ అతను ఉస్మాని పాటను రాశాడు దీనిని అనేక ఇతర పంజాబీ కళాకారులు ప్రదర్శించారు 1988 మార్చ్ 8న భారతదేశంలోని పంజాబ్లో జరిగిన తిరుగుబాటు సమయంలో అతని ప్రజాదరణ గరిష్ట స్థాయిలో ఉన్నప్పుడు చంకీల మరియు అతని రెండవ భార్య అమర్ చోద్ వారి బృందంలోని ఇద్దరు సభ్యులతో పాటు హత్య చేయబడ్డారు ఈ కేసు ఇప్పటికీ అపరిస్కృతంగానే ఉంది బాల్యం అమర్ సింగ్ చంకిలా ధని రామ్ గా 21 జులై 1960 రోజున భారతదేశంలోని పంజాబ్లోని లుధియానా సమీపంలోని డిగ్రీ గ్రామంలో ఒక దళిత సిక్కు కుటుంబంలో జన్మించినాడు ఎలక్ట్రిషన్ కావాలని అతని ఆశలు నెరవేరలేదు మరియు అతను చివరికి ఉద్యానాలోని ఒక వస్త్ర మిల్లులో పని దొరికించుకున్నాడు 1988 మార్చ్ 8వ తారీఖున మధ్యాహ్నం సుమారు రెండు గంటలకు పంజాబ్లోని మోహసంపూర్లో ప్రదర్శన ఇవ్వడానికి వచ్చిన చంకీల మరియు అతని భార్య అమర్ జ్యోతి వారి వాహనం నుండి దిగుతుండగా కాల్చి చంపబడ్డారు మోటార్ సైకిల్ పై వచ్చిన ఒక ముఠా అనేక రౌండ్లు కాల్పులు జరిపింది ఈ కాల్పుల్లో ఆ దంపతులు మరియు వారి పరివారంలోని ఇతర సభ్యులు తీవ్రంగా గాయపడ్డారు అయితే ఈ కాల్పులు ఘటనకు సంబంధించిన ఎన్నడూ ఎవరిని అరెస్టు చేయలేదు మరియు ఈ కేసు ఎప్పటికీ పరిష్కారం కాలేదు దీనికి సిక్కు మిలిటెంట్లు బాధ్యులని ఆరోపణలు వచ్చాయి ఈ హత్యపై స్వతంత్రంగా దర్యాప్తు చేసిన చంకిల సన్నిహితుడు మరియు గీత రచయిత స్వర్ణ శివాయ ఈ సిద్ధాంతాన్ని ఖండించారు చమకీల వివాదాస్పద పాటల కారణంగా మూడు ఖరిస్టాన్ని మినీ టైం సంస్థలు అతడిని లక్ష్యంగా చేసుకునే అని శివాయ వెల్లడించాడు మధ్యవర్తిగా వ్యవహరిస్తూ సిబియా అమృత్సర్లోని దర్బార్ సాహెబ్ లో చమకీల మరియు ఐదుగురు కలుస్తా అనే నాయకుల ప్రతినిధి బృందం మధ్య సమావేశాన్ని ఏర్పాటు చేశారు అక్కడ చంకీల క్షమాపణ చెప్పి తన పాటల ఇతివృత్తాలను మార్చుకుంటానని ప్రతిజ్ఞ చేశాడు నా తరువాత చంకీల సిక్కు చరిత్ర పై సాధన్ బాబాకు లాయ తేరా నస్కాన

అమర్ సింగ్ చమ్కిలా



నేపథ్య సమాచారం

తో సహా కొన్ని చిరస్మయమైన పాటలను ప్రదర్శించాడు అతని హత్యకు కలుస్తాను బాధ్యులని సివియ అనుమానంగానే ఉన్నారు నా జీవితాంతం అతని హత్య వెనుక ఎవరున్నారో నేను దర్యాప్తు చేస్తూనే ఉన్నాను అని అన్నాడు ఈరోజు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ సంతాపం ప్రకటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు అఖిల భారతీయ చేనేత సమాఖ్య కోర్ కమిటీ సభ్యులు మరియు మహేశ్వరం నియోజకవర్గం భవిష్య నగరి జేఏసీ గౌరవాధ్యక్షుడు మరియు బిసిఐఎఫ్ స్టేట్ కోఆర్డినేటర్ తెలంగాణ రాష్ట్రం 1996 న్యూఢిల్లీలో కేంద్ర మంత్రివర్యులు డాక్టర్ తంగా బాలు గారిచే శ్రమశక్తి అవార్డు గ్రహీత కర్నాటి మనోహర్ మహేశ్వరంరిరి

## ఆగస్టు 30లోగా అన్ని గురుకుల విద్యాసంస్థల తనిఖీలు పూర్తి చేయాలి

**ప్రతి ఆర్సీవో వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, కళల్లోనూ ప్రతిభను పెంపొందించాలి**

**సంక్షేమ గురుకుల విద్యాసంస్థల రీజినల్ కోఆర్డినేటింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నందిశా నిర్దేశం**

**హైదరాబాద్** : మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ (ఓఏఖుఃఅచిఖీఇమొ) పరిధిలోని అన్ని గురుకుల విద్యాసంస్థలను ఈ ఏడాది ఆగస్టు 30లోగా పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని అధికారులను మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం . బీసీ గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, విద్యార్థుల సంక్షేమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. గురుకుల విద్యాసంస్థల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణాన్ని కల్పించేలా అధికారులు పనిచేయాలని,ప్రతి రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ (ఖీఅూ) వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను సందర్శించాలని ఆదేశించారుర. ఆర్సీవోలు కేవలం పర్యవేక్షణకే పరిమితం కాకుండా ప్రధాన కార్యాలయం, జిల్లా యంత్రాంగం, విద్యాసంస్థల మధ్య సమన్వయం కల్పించే సంధాన కర్తలుగా వ్యవహరించాలని సూచించడం జరిగింది. సొంత భవనాలు లేని గురుకుల విద్యాసంస్థలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని, ఇందుకోసం సంబంధిత జిల్లా కలెక్టర్లతో సమావేశమై అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, ఏ నియోజకవర్గానికి అనుమతి పొందిన విద్యాసంస్థ అదే నియోజకవర్గ పరిధిలో భవనాలను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని సూచించి. అద్దె భవనాలకు చెల్లించే మొత్తంలో ఆరు శాతం నిధులను భవనాల మరమ్మతులకు తప్పనిసరిగా వినియోగించేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి విద్యాసంస్థలో రెయిన్వాటర్ హార్వెస్టింగ్ వ్యవస్థలను సమర్థవంతంగా అమలు చేసి భవిష్యత్తులో నీటి కొరత ఏర్పడకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించడం జరిగింది . తల్లిదండ్రుల నుంచి వచ్చే ఫిర్యాదులు, సూచనలు, సలహాలను ఎప్పటికప్పుడు ప్రధాన కార్యాలయానికి తెలియజేసి వాటిపై సత్వర చర్యలు తీసుకోవాలని. విద్యార్థులకు పాఠ్యాంశాల్లోనే కాకుండా క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసం వంటి రంగాల్లోనూ ప్రోత్సాహం అందించి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని సూచించి,ప్రతిభ గల విద్యార్థుల వివరాలు తెలియజేస్తే వారికి ప్రభుత్వం తరపున మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిసారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనుకాకుండా సైకాలజిస్ట్ లతో అవగాహన సమావేశాలు నిర్వహించాలని ఆయన సూచించి,విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యంతో ఉండేలా చర్యలు తీసుకోవాలని . ఈ విద్యా సంవత్సరంలో ఎక్కడా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరగకుండా వంటశాలలు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల కనీసం 15 గురుకుల విద్యాసంస్థలను తాను, కమిషనర్, కార్యదర్శి అకస్మిక తనిఖీలు చేస్తామని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శించవద్దని హెచ్చరించడం జరిగింది .మూసీ గురుకుల విద్యాసంస్థకు సొంత భవనం నిర్మాణం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని వెల్లడించడం జరిగింది . విద్యార్థులతో విస్తృతంగా మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతను కూడా వారికి అప్పగించాలని సూచించారు.

## నైరుతి రిటర్న్స్...

**హైదరాబాద్** : ఎల్నీనో ప్రభావంతో కొన్ని వారాలుగా అడపాదడపా వర్షాలు తప్పా.. వరుణుడి కరుణ లేదు. ఉక్కపోతతో కూడిన వాతావరణం.. రైతులలో పెరుగుతున్న ఆందోళనల నేపథ్యంలో వాతావరణ శాఖ వర్షాలపై కీలక అప్డేట్ ఇచ్చింది. దేశంలో పలుచోట్ల నైరుతి రుతుపవనాలు యాక్టివ్ అయ్యాయని వాతావరణ శాఖ తెలిపింది.. రాబోయే రోజుల్లో భారతదేశ నైరుతి రుతుపవనాలు తిరిగి బలం పుంజుకునేందుకు అవకాశం ఉండటంతో.. రాబోయే రోజుల్లో వర్షాలు కురుస్తాయని ఐఎండీ.. అంచనా వేసింది. ప్రస్తుతం.. విస్తారంగా వర్షాలు కురవడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని.. ఆదివారం నుంచి వర్షపాతం క్రమంగా పెరిగి, వచ్చే వారం దేశంలోని పలు ప్రాంతాలకు విస్తరించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ (ఐఎమ్డి) పేర్కొంది. విడతల వారీగా కురిసే వర్షాలు నేలలో తేమను మెరుగుపరచి, పంట పెరుగుదలకు తోడ్పడి, మైదాన ప్రాంతాలంతటా నిరంతరంగా ఉన్న వేడి నుండి ఉపశమనం కలిగిస్తాయని అంచనా వేసింది.జూలై నెలలో చాలా వరకు రుతుపవనాలు బలహీనపడటానికి బంగాళాఖాతంలో బలమైన వాతావరణ వ్యవస్థలు లేకపోవడమే కారణమని చెప్పవచ్చు. తక్కువ అల్పపీడన వ్యవస్థలు ఏర్పడటంతో, తేమ రవాణా బలహీనపడి, మధ్య ? ద్వీపకల్ప భారతదేశం అంతటా సుదీర్ఘ పొడి వాతావరణం నెలకొంది. అనేక నగరాల్లో తేమ అధికంగా ఉన్నప్పటికీ, మేఘాలు ఏర్పడటం పరిమితంగా ఉండటంతో, చెప్పుకోదగ్గ వర్షపాతం లేక ప్రజలు అసౌకర్యమైన వేడిని తట్టుకోవలసి వచ్చింది. ఈ కాలంలో, వర్షపాతం ప్రధానంగా హిమాలయ ప్రాంతంలోని కొన్ని భాగాలకే పరిమితమైంది. అయితే పెద్ద వ్యవసాయ ప్రాంతాలలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందుబాటులో ఉన్న వర్షపాత సమాచారం ప్రకారం, ఈ నెలలో ఇప్పటివరకు భారతదేశంలో సాధారణం కంటే చాలా తక్కువ వర్షపాతం నమోదైంది. అందువల్ల, కాలానుగుణ లోటును పూడ్చడానికి రాబోయే వర్షపాత కాలం అత్యంత కీలకం.ఆదివారం నుంచి పలు ప్రాంతాల్లో వర్షాలు విస్తృతంగా కురిసి, వారం పొడవునా మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని ఐఎండీ అంచనా వేసింది.. ఈశాన్య భారతదేశంలోని రాష్ట్రాలలో మొదట వర్షపాతం పెరిగే అవకాశం ఉంది.. ఆ తర్వాత ఒడిశా, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, బీహార్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, ఢిల్లీ-ఎన్సిఆర్‌లలో వర్షపాతం పెరుగుతుంది. ఈ వాతావరణ వ్యవస్థ భూభాగంలోకి ప్రవేశిస్తున్నందున, మధ్య, వాయువ్య భారతదేశంలోని పలు ప్రాంతాలలో కూడా మోస్తరు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.

# మౌన రాజకీయాలు చేస్తున్న మల్లారెడ్డి

తెలంగాణ రాజకీయాల్లో సీనియర్ నేత, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని లక్ష్యంగా చేసుకుని సొంత పార్టీ సోషల్ మీడియా విభాగాలు ఒక్కసారిగా దాడికి దిగడం ఇప్పుడు రాష్ట్ర పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రజాకవి అందెశ్రీకి సంబంధించిన ఒక అధికారిక కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి మల్లారెడ్డి ఒకే వేదికను పంచుకున్నారు. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి వేదికపై నుంచే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో రాజకీయ విమర్శలు గుప్పించారు. అయితే, రేవంత్ రెడ్డి విమర్శలు చేస్తున్నప్పుడు పక్కనే ఉన్న మల్లారెడ్డి వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయలేదని, కనీసం నిరసన కూడా తెలపకుండా మౌనంగా ఉండిపోయారనేది గులాబీ శ్రేణుల ప్రధాన ఆగ్రహం.వాస్తవానికి, గత కొంతకాలంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకలాపాల్లో మల్లారెడ్డి పెద్దగా చురుగ్గా వ్యవహరించడం లేదు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఆయన పార్టీ కార్యక్రమాలకు కాస్త దూరంగానే ఉంటున్నారు. వర్తమాన రాజకీయాల్లో ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా భారీ విద్యాసంస్థలు, వ్యాపార సామ్రాజ్యాలు ఉన్న నాయకులు ఎదుర్కొనే రాజకీయ ఒత్తిళ్ల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏ రకమైన సమీకరణాలు, వ్యూహాలతో మల్లారెడ్డిని పార్టీలోకి చేర్చుకున్నారో.. ఇప్పుడు కేంద్ర, రాష్ట్రాల్లోని అధికార పార్టీలు కూడా అదే తరహా ఒత్తిళ్లకు లేదా ఆకర్షణ మంత్రాలకు పాల్పడుతున్నాయనేది బహిరంగ రహస్యం.ఇలాంటి కత్తిమీద సాము లాంటి పరిస్థితుల్లో, ఆయన పార్టీ మారుతారనే ప్రచారం జరుగుతున్నప్పటికీ, సొంత పార్టీ బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా ఎక్కడా ఒక్క మాట కూడా మాట్లాడకుండా సైలెంట్‌గా ఉండటమే ఒక రకంగా గొప్ప విషయం. ఈ సున్నితమైన తరుణంలో మల్లారెడ్డి లాంటి సీనియర్ నేతను గుర్తించకుండా, ఆయనపై సోషల్ మీడియా ద్వారా దాడి చేయించడం వల్ల బీఆర్ఎస్‌కు ఎలాంటి రాజకీయ ప్రయోజనమూ ఉండదు. మల్లారెడ్డి కేవలం ఒక సాధారణ ఎమ్మెల్యే మాత్రమే కాదు; మేడ్చల్ నియోజకవర్గంతో పాటు గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని, బలమైన అనుచరగణాన్ని సంపాదించుకున్న ఒక స్టేచర్ ఉన్న లీడర్. ఆయన వ్యాపారాలు, విద్యాసంస్థల రక్షణ కోసం అధికార పక్షంతో సఖ్యతగా ఉండటం రాజకీయంగా సహజం. అంతమాత్రానికే ఆయనను బలిపశువును చేస్తూ ట్రోలింగ్ చేయడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ. రాజకీయాల్లో శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరు. రేపటి రోజున రాజకీయ సమీకరణాలు మారి, కాంగ్రెస్ లేదా బీజేపీ కంటే బీఆర్ఎస్ పార్టీయే తమ భవిష్యత్తుకు బెటర్ అని మల్లారెడ్డి భావిస్తే.. ఆయన పార్టీ మారాలనే ఆలోచనను పక్కన పెట్టి మళ్లీ గులాబీ గూటిలోనే కొనసాగే అవకాశం ఉంటుంది. అలా కాకుండా ఇప్పుడే ఆయనను టార్గెట్ చేసి దూరం చేసుకుంటే, ఆయన అధికార పార్టీ వైపు అడుగులు వేయడానికి బీఆర్ఎస్సే స్వయంగా దారి చూపించినట్లవుతుంది. కాబట్టి, ఆవేశంతో కాకుండా ఆలోచనతో, మల్లారెడ్డి లాంటి సీనియర్ల విషయంలో వ్యూహాత్మక మౌనాన్ని ప్రదర్శించడమే బీఆర్ఎస్ లీడర్‌షిప్‌కు మేలు చేకూరుస్తుందని అనుకోవచ్చు.



EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551